# COVID-19 Survey Conducted in Dravidian University - Adopted Village – Yamaganipalle – Day 3

## ద్రావిడ విశ్వవిద్యాలయ దత్తత గ్రామాల్లో కొనసాగుతున్న కోవిడ్-19 అవగాహన సర్వేలు

తేది:16.07.2020

యుజిసి, న్యూఢిల్లీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కోరిక మేరకు ద్రావిడ విశ్వవిద్యాలయం దత్తత గ్రామాల్లో కోవిడ్-19పై అవగాహన సర్వేలు నిర్వహిస్తోంది. ఇందు నిమిత్తమై వర్శిటీ నియమించిన పరిశోధనా బృందం ఈ నెల 14వ తేదీ నుండి గ్రామాలలో సర్వే నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మూడవ రోజు గురువారం యామగానిపల్లి గ్రామంలో సర్వే నిర్వహించారు.ఈ సర్వే ద్వారా గ్రామస్థుల నుండి కోవిడ్-19పై వారికి గల అవగాహన స్థాయిలను పరిశీలించడమే గాక, ఉద్యోగ, ఆహార భద్రత, కుటంబ భద్రత, విద్య భౌతిక మరియు మానసిక ఆరోగ్యము మొదలైన అంశాలలో గ్రామస్థులకు ఎలాంటి సవాళ్ళను ఎదుర్కొంటున్నారు, వాటిని అధిగమించడానికి ఏ విధమైన వ్యూహాలను, మార్గాలను అనుసరిస్తున్నారు అనే సమాచారాన్ని కూడా సేకరిస్తున్నారు. సమాచారం అందించిన వారికి మాస్కులను పంచిపెట్టి, వాటి యొక్క ప్రాధాన్యతను కూడా తెలియజేశారు.ఈ సర్వే ద్వారా కరోనా వైరస్‌కు సంబంధించిన ఎన్నో తెలియని విషయాలను ముఖాముఖి మాట్లాడడం ద్వారా తెలుసుకున్నామని, మరిన్ని సందేహాలను నివృత్తి చేసుకున్నారని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిశోధనా బృందం సభ్యులు డా.కిషోర్, డా.మారియప్పన్, డా.ప్రసాద్ నాయక్, డా.సరస్వతి, డా.శైలమ్మ, యామగానిపల్లె పంచాయితీ కార్యదర్శి శివ శంకరయ్య, సంక్షేమ అధికారిఈశ్వర్, గ్రామ వాలంటీర్లు, యు.బి.ఎ కోఆర్డినేటర్, సర్వే కోఆర్డినేటర్ డా.యశోద పాల్గొన్నారు.

